Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

స్పాట్ ఎడిషన్

epaper.telanganaveena.com హైదరాబాద్ గురువారం 04.07.2024

# ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ




తెలంగాణవీణ,జాతీయం

ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రానికి ఆర్థికసాయం, ఇతర అంశాలపై సుమారు అరగంటపాటు ప్రధానితో చర్చించారు. అంతకుముందు రాష్ట్రానికి చెందిన ఎన్డీయే ఎంపీలతో కలిసి కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను చంద్రబాబు కలిశారు. ఆయనతో వివిధ అంశాలపై మాట్లాడారు. మధ్యాహ్నం కేంద్రమంత్రులు అమిత్‌షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం భేటీ అవుతారు. సాయంత్రం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురీతో చంద్రబాబు సమావేశం కానున్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలు కాల్చడంపై మండిపడుతూ షర్మిల ట్వీట్

* దిష్టిబొమ్మలే కాదు గోద్రా, మణిపూర్ లను తగలబెట్టించిన చరిత్ర మోదీదని తీవ్ర వ్యాఖ్యలు
* ఆకాశం మీద ఉమ్మితే మీ మీదే పడుతుందంటూ హెచ్చరిక
* మణిపూర్ తగలబడుతుంటే అక్కడ పర్యటించే ధైర్యంలేని మీరా దేశానికి మంచిచేసేదంటూ నిలదీసిన షర్మిల



YS Sharmila
@realyssharmila

" ఝూట్ బోలో, బార్ బార్ ఝూట్ బోలో " అంటూ పార్లమెంట్ ను అబద్ధాల కార్ఖానాగా నడుపుతూ, మాటిమాటికీ, ముమ్మాటికీ దేశ ప్రజలను మభ్యపెడుతూ, సంస్కారం, విచక్షణ కోల్పోయి సాక్షాత్తు పార్లమెంటు సాక్షిగా ఫాసిస్టు పాలన నడుపుతున్న నరేంద్ర మోదీ గారు. మీకో సూటి ప్రశ్న. వీరోచిత పోరాటపటిమ, అద్భుత వాగ్ధాటి, మనసా వాచా కర్మణా దేశం, ప్రజల కోసమే నిలబడే నిస్వార్థ చింతన, ఇలాంటి లక్షణాలు నింపుకున్న రాహుల్ గాంధీ గారిని అవమానిద్దామనుకుని, అడ్డుకుంటూ, అయన దిష్టి బొమ్మలను కాల్పించే నీచ సంస్కృతితో ఏమి సాధిస్తారు మీరు, మీ పార్టీ చెంచాలు! ఆకాశం మీద ఉమ్మితే మీ మీదే పడుతుందని మర్చిపోతున్నారు.

మీ నీచ రాజకీయాలు, మోసపూర్తి చర్యలు, ప్రజల గుండెల్లో విషం నింపే కుట్రపూరిత కోరలు, ఇవన్నీ యావత్ దేశం గమనిస్తోంది, మీ మాయమాటలతో మోసపోయేంత అమాయకులు కారు ప్రజలు. మణిపూర్ నరమేధంతో తరతరాల భవితకు సర్వనాశనం జరుగుతుంటే పర్యటించలేని పిరికి ప్రభుత్వం మీది. మీరా దేశానికి మంచి చేసేది, మీరా రాజ్యాంగం గురించి మాట్లాడేది. దిష్టి బొమ్మలే కాదు, గోద్రా, మణిపుర్లు కూడా తగలబెట్టించిన నైజము మోదీది. ఐక్యత, ప్రేమ, శాంతి, సోదరాభావం కోసం వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన ఘనత రాహుల్ గాంధీ గారిది.

## గ్రూప్-1 మెయిన్స్‌పై అభ్యర్థులకు టీజీపీఎస్సీ కీలక అప్డేట్

* మెయిన్స్‌కు 1:50 నిష్పత్తిలోనే అభ్యర్థుల ఎంపిక అంటూ స్పష్టీకరణ
* 1:100 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక సాధ్యం కాదని వెల్లడి
* జీఓ నం. 29, 55 మేరకు అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్న టీజీపీఎస్సీ

## సినిమాలు చేయడంపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఇప్పుడు పొలిటికల్ స్టార్ గా మారారు. ఆయనిప్పుడు డిప్యూటీ సీఎంగా ఉన్నారు. పలు కీలక శాఖలకు మంత్రిగా ఉన్నారు. తనకు కేటాయించిన శాఖలపై వరుసగా రివ్యూలు చేస్తూ చాలా బిజీగా ఉన్నారు పవన్ కల్యాణ్. ప్రజలకు సేవ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ పరిస్థితుల్లో పవన్ కల్యాణ్ ఇక ముందు సినిమాలు చేస్తారా? లేదా? అన్నది అభిమానులను వేధిస్తున్న ప్రశ్న. తమ అభిమాన నాయకుడిని ఇక ముందు సిల్వర్ స్క్రీన్ పై చూడలేమా? అని వారు వర్రీ అవుతున్నారు.

## బోనం ఆధ్యాత్మిక సంబురం.. ఆరోగ్య రహస్యం కూడా..

* జూలై 6న ఆషాడమాసం ప్రారంభం..
* జూలై 7వ తేదీ ఆదివారం నుంచి బోనాలు ప్రారంభం..
* తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ..
* ఆధ్యాత్మిక కారణాలకు మించిన ఆరోగ్య రహస్యాలు..

## ఫోన్ ట్యాపింగ్ కేసుపై తొలిసారి స్పందించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

* హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన ప్రభుత్వం
* బాధితుల్లో రేవంత్, ఉత్తమ్, పొంగులేటి, హైకోర్టు జడ్జి శరత్ ఉన్నట్టు వెల్లడి
* వివరాలు పరిశీలించాక స్పందిస్తామన్న కేంద్రం

## కీరవాణికి చిరంజీవి బర్త్‌డే విషెస్..

* నేడు ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి పుట్టినరోజు
* 'ఎక్స్' వేదికగా కీరవాణికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మెగాస్టార్
* విశ్వంభర సినిమా తాలూకు మ్యూజిక్ సిట్టింగ్స్ వీడియోను పంచుకున్న చిరు



తెలంగాణవీణ, హైదరాబాద్

నేడు ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డ్ విజేత ఎంఎం కీరవాణి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు సినీ, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు బర్త్‌డే విషెస్ తెలుపుతున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా 'ఎక్స్' వేదికగా కీరవాణికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. "ఈ రోజే జన్మించిన మా 'ఆస్కారుడు' ఎం.ఎం. కీరవాణికి నా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు!" అంటూ చిరు ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు ఓ వీడియోను కూడా జోడించారు. 'విశ్వంభర' సినిమా తాలూకు మ్యూజిక్ సిట్టింగ్స్ వీడియోలో ఉంది. ఈ వీడియోను చిరంజీవి తన గాత్రంతో పంచుకోవడం విశేషం. తనకు పాత రోజులు గుర్తొచ్చాయంటూ ఈ వీడియోను షేర్ చేసి.. కీరవాణి బర్త్‌డే స్పెషల్ అంటూ ఆయనకు విషెస్ చెప్పారు. "గతంలో సినిమాలకు పాటలు కంపోజ్ చేయాలంటే మ్యూజిక్ డైరెక్టర్ ఆధ్వర్యంలో అందరూ మూవీ టీమ్ కూర్చొని పాటల గురించి చర్చించుకుని ఫైనల్ చేసేవారు. కానీ ఇప్పుడు రోజులు మారిపోయాయి. విశ్వంభర సినిమాతో మళ్లీ ఆ ఆనవాయితీ తీసుకొచ్చారు. మా ఇంట్లో మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి తన టీమ్‌తో కలిసి విశ్వంభర మ్యూజిక్ సిట్టింగ్స్ పెట్టారు" అంటూ చెప్పుకొచ్చారు. ఈ ప్రోగ్రామ్‌లో మెగాస్టార్‌తో పాటు డైరెక్టర్ వశిష్ఠ, మిగతా మూవీ టీమ్ పాల్గొని సందడి చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.